
సినీ నిర్మాతలకు కథలను అందించే నిమిత్తం విడుదల చేస్తున్న నవరసాల తొలి మినీ నవల
INDIA
క్రికెట్
అండ్
లవ్
బి.ఎస్. జగదీశ్
ఏ.పి. సినీ రచయితల సంఘంలో రిజిస్టర్ చేయబడినది

మా "మురళీకృష్ణ" గ్రూప్ ఓం 44వ సం॥లోనికి అడుగిడిన శుభవేళ...

ఆత్మీయులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మా కస్టమర్ దేవుళ్ళందరికి మా శుభాభినందనలు.

**మీ ఆదరాభిమానాలు పొందుతున్న మా గ్రూప్**

- ★ మురళీకృష్ణ 70 వెజ్ & నాన్‌వెజ్ Multicuisine A.C.Restaurant
- ★ మురళీకృష్ణ శాకాహారభోజనము కాఫీ, టిఫిన్ & ఐస్‌క్రీమ్స్
- ★ మురళీకృష్ణ నేతి మిఠాయిలు
- ★ మురళీకృష్ణ పిక్‌నిక్ ఐస్‌క్రీమ్స్

మద్రాసు బస్టాండు దగ్గర, నెల్లూరు.

17-2-2013న మా గ్రూప్ నుండి వచ్చిన

మరో "ఆణిముత్యం"

# నిర్వాణ

మాగుంట లే అవుట్, నెల్లూరు

ని ఆదరించి, అభిమానిస్తున్న మా కస్టమర్ దేవుళ్ళకు ధన్యవాదాలు.

సకుటుంబ సమేతంగా విచ్చేసి మా శుచి రుచికరమైన ఐటమ్స్‌ని ఆస్వాదించండి... ఆరగించండి... ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపండి.

మీ...

**గ్రోసు గోపాలయ్య**



ఆహారమే ఆరోగ్యము ఆరోగ్యమే ఆనందం ఆనందమే అదృష్టం

సినీ నిర్మాతలకు కథలను అందించే నిమిత్తం
విడుదల చేస్తున్న నవరసాల తొలి మినీ నవల

# క్రికెట్ అండ్ లవ్





(ఏ.పి. సినీ రచయితల సంఘంలో రిజిస్టర్ చేయబడినది)

## బి.ఎస్. జగదీశ్

**మధురం పబ్లికేషన్స్**
2-2-18/17, డి.డి.కాలనీ, బాగ్ అంబర్‌పేట్,
హైదరాబాద్ - 500013.
ఫోన్: 040-27426521, సెల్: 8712153417.

# క్రికెట్ అండ్ లవ్

**బి.ఎస్. జగదీశ్**

© రచయిత

**తొలి ప్రచురణ :**

**24 ఏప్రిల్ 2013**

**(సచిన్ టెండూల్కర్ 40వ జన్మదినోత్సవం సందర్భంగా)**

**పుస్తకం ప్రతులకు/ సలహాలకు/ సూచనలకు సంప్రదించవలసిన చిరునామా :**

**బి.ఎస్. జగదీశ్**

2-2-18/17, డి.డి.కాలనీ, బాగ్ అంబర్‌పేట్,
హైదరాబాద్ - 500013.
ఫోన్: 040-27426521, సెల్: 8712153417.

**వెల : రూ. 100/-**

**డి.టి.పి.:**

**కొమ్మూరి ప్రసాద్**

**జి. సీతారామ్**

**పుస్తక రూపకల్పన :**

**క్రియేటివ్ లింక్స్**

1-8-725/ఎ/1, బాలాజి భాగ్యనగర్ అపార్ట్‌మెంట్స్,
నల్లకుంట, హైదరాబాద్-500044.
ఫోన్ : 98485 06964.

# నా మాట



ఇది ప్రతి కుటుంబంలో జరిగే సంఘర్షణ నుంచి పుట్టుకొచ్చిన కథ. సాధారణంగా మన మధ్యతరగతి కుటుంబాల్లో పుట్టిన పిల్లలకు చదువుకు మించిన టాలెంట్స్ చాలా రంగాల్లో మనం గమనిస్తూ ఉంటాం. కానీ పిల్లలను అటువైపు ప్రోత్సహించడానికి మనం జంకుతాం. కారణం ఆర్థిక స్థోమత లేకపోవడం ఒక కారణం. చదువును నమ్ముకుంటే రేపొద్దున పొట్ట పోషించుకునే ఉద్యోగం దొరికే అవకాశం ఉంటుంది కానీ, ఇతర రంగాల్లో ఉన్న ప్రతిభతో బ్రతుకుతెరువు దొరుకుతుందన్న నమ్మకం లేకపోవడం రెండో కారణం. కాదని ప్రోత్సహించినా, రేప్పొద్దున రాణించలేకపోతే డిసప్పాయింట్ చెందుతారని ఏమూలో భయం. రెంటికి చెడ్డ రేవడిలా వారి పరిస్థితి కాకూడదని ఉదయం నిద్ర లేచినప్పటి నుంచీ రాత్రి పడుకోబోయేవరకు పిల్లల్ని "చదువు" "చదువు" "చదువు" అంటూ వారి ప్రాణాల్ని తోడేస్తూ, వారికున్న "టాలెంట్స్" ను కాలరాస్తున్నాం.

భగవంతుడు ఏ మనిషికీ పలు రంగాల్లో అభిరుచినీ, టాలెంట్‌నూ ఇవ్వకూడదు. అలా ఇస్తే వాడు ఏ రంగంలో ముందుకు పోవాలో అర్థంకాక చివరకు దేనికీ పనికిరాకుండా పోతాడు. అందుకు ఉదాహరణ నా జీవితం.

కాలేజీలో చదువుకొనే రోజుల్లో సాహిత్యం మీదున్న ఇంట్రెస్టుతో మ్యాగజైన్‌లో కథలూ, కవితలూ వ్రాస్తే మా తెలుగు లెక్చరర్ ప్రత్యేకంగా తన గదికి పిలిపించుకుని అభినందనలు తెలిపాడు. స్నేహితుల నుంచి కూడా మంచి

స్పందన వచ్చింది. అంతే, ఆ రోజు నిర్ణయించుకున్నాను - జీవితంలో ఓ రైటర్‌గా స్థిరపడిపోవాలని. కానీ కాలేకపోయాను.

కాలేజీ క్రికెట్ టీంలో నాకు స్థానం కల్పించకపోయేసరికి కోపంతో, కసితో సద్దెన్నం కట్టుకొని చుట్టుపక్కల పల్లెల నుంచి సైకిళ్ళలో వచ్చే స్నేహితులందరినీ కలుపుకొని ఓ జూనియర్ టీంను తయారుచేసి మా పి.ఇ.టి. సార్ సిగ్గుపడేలా సీనియర్ టీంను ఓడించాను. తోటి అధ్యాపకులూ, విద్యార్థులూ నన్ను ఆకాశానికి ఎత్తేసి "కృషి చేస్తే నువ్వు రంజీ ట్రోఫీకి" సెలెక్ట్ అవుతావని చెప్పినప్పుడు జీవితంలో క్రికెట్ ప్లేయర్‌గా సెటిల్ అవ్వాలనుకున్నాను. కానీ కాలేకపోయాను.

చదువు మీద శ్రద్ధ ఉన్నా ఎక్స్‌ట్రా కర్రికులర్ యాక్టివిటీస్‌లో యాక్టివ్‌గా ఉన్నందున సబ్జెక్ట్స్‌లో పెద్దగా మార్కులు వచ్చేవి కావు. దాంతో ఒకరోజు ప్రిన్సిపాల్ గారు వచ్చి సహవిద్యార్థినిని చూపిస్తూ - "అన్ని సబ్జెక్టులలో ఫస్టు మార్కులు తెచ్చుకుంది. ఆ అమ్మాయిని చూసి సిగ్గు తెచ్చుకోండి" అంటూ నావైపు చూసి అన్నప్పుడు - ఆ అమ్మాయి నా వంక గర్వంగా చూసి నవ్వినప్పుడు, మయసభలో ద్రౌపది నవ్వినప్పుడు అవమానంతో కుమిలిపోయిన దుర్యోధనుడిలా క్రుంగిపోయాను. జనరల్‌గా ఎక్కువ మార్కులు వచ్చిన మగపిల్లలతో కంపేర్ చేస్తే నేను పెద్దగా పట్టించుకోను. లైట్‌గా తీసుకుంటాను. కానీ ఓ ఆడపిల్లతో పోల్చినపుడు అవమానంతో నా మనసు దహించుకుపోయింది. ఇక లాభం లేదు. ఈ అమ్మాయిని బీట్ చెయ్యకపోతే నా జీవితం వ్యర్థం అనుకున్నాను. కొన్నాళ్ళు ఎక్స్‌ట్రా కర్రికులర్ యాక్టివిటీస్ పక్కనపెట్టి నాకిష్టమైన ఇంగ్లీషు, తెలుగు లాంగ్వేజస్ మీద కాన్‌సెంట్రేట్ చేశాను. అంతే. ఇంటర్‌లో రెండు సంవత్సరాలూ ఫస్టు నేనే. లెక్చరర్ పాండురంగారావు గారు బాగా అప్రిసియేట్ చేసి ఐ.ఎ.ఎస్. చదవమన్నారు. అప్పుడు నేను కలెక్టర్‌ను అవ్వాలనుకున్నాను. కానీ కాలేకపోయాను.

పాటల పోటీలో పాల్గొని ప్రైజ్ కొట్టినప్పుడు గాయకుడ్ని కావాలనుకొని కాలేకపోయాను.

షటిల్ బాడ్మింటన్‌లో అప్పటి స్టేట్ ఛాంపియన్ రవి సుకుమార్‌కు గట్టి పోటీ ఇచ్చి "పడుకొనె" కావాలనుకొని పడుకుండి పోయాను. అదృష్టమో, దురదృష్టమో తెలీదుకానీ నా పిల్లలకూ నా లక్షణాలే వచ్చాయి.

కనీసం మా పెద్దబ్బాయి టాలెంట్ చూసి క్రికెట్‌లో టెండూల్కర్

అంతవాణ్ణి చేయాలని ప్రయత్నిస్తుంటే, నా భార్య వాడికి బ్రెయిన్ వాష్ చేసి, ఐ.ఐ.టి. చదివించి ఇంజనీర్ని చేసింది. ప్రస్తుతం మా రెండో అబ్బాయిని గాయకుణ్ణి చేయాలన్న ప్రయత్నంలో ఉన్నాను. అలా అయినా నా కోర్కె తీరుతుందన్న ఆశతో. చదువులో రాణించే అబ్బాయిని అనవసరంగా సంగీతం వైపు మళ్ళించి భవిష్యత్తును పాడు చేస్తున్నానని అందరూ నన్ను తిట్టి పోస్తున్నారు. వాడు సేఫ్ సైడ్‌గా ఓ పక్క ఎం.బి.ఏ. చేస్తూ తన ప్రయత్నాలు తాను చేసుకుంటున్నాడు.

ఈ సంఘటనలు అన్నీ క్రోడీకరించి "అజేయుడు" పేరుతో నాటిక వ్రాసి ఆల్ ఇండియా రేడియో వారికి అందిస్తే, చాలా బాగుందని అభినందించి పలుమార్లు ప్రసారం చేశారు. ఇది సినిమాగా వస్తే ఇంకా బాగుంటుందన్న ప్రధానోద్దేశంతో ఈ నవలను మీ ముందుకు తీసుకువస్తున్నాను.

ఇందుకు ప్రేరణ మాత్రం తప్పకుండా శరత్‌బాబు నవలే. ఎందుకంటే తక్కువ పేజీల్లో అద్భుతమైన సాహిత్యం అందించారాయన. అలాంటి నవలలు ఎన్నో జనరంజకమైన చలన చిత్రాలుగా వెలువడి చరిత్రలో చిరస్థాయిగా నిలబడిపోయాయి. మచ్చుకు "దేవదాసు", "బాటసారి" సినిమాలు.

ఇది సచిన్ టెండూల్కర్ కథ కాదు. ఆయన్ను ఇన్స్పిరేషన్‌గా తీసుకొని ఆ స్థాయికి ఎదిగిన ఓ మధ్యతరగతి కుటుంబీకుడి గాథ.

ఇందులోని పాత్రలు కేవలం కల్పితం. ఎవ్వరినీ ఉద్దేశింపబడినవి కావు.

నేను చదువుకున్న, ఒంగోలు ఎ.బి.ఎమ్. కాలేజీలో ప్రముఖ నిర్మాత శ్రీ డి.రామానాయుడు గార్కి ఘనంగా పౌర సన్మానం జరిగినప్పుడు అక్కడ పెద్దలు ఆయన్ను ఓ ప్రశ్న అడిగారు. మీ సినిమాలు విజయవంతం కావడానికి ముఖ్య కారణం ఏంటి? అందుకు ఆయన ఒక్క ముక్కలో సమాధానం చెప్పారు. "కథ". ఆ సమాధానం ఇప్పటికీ ఎప్పటికీ నా చెవుల్లో మారుమ్రోగుతూనే ఉంటుంది. అందుకే ముఖ్యంగా సినిమా నిర్మాతలకు మంచి కథలను అందించే ప్రయత్నంలో భాగంగా ప్రథమ మినీ నవలతో మీ ఆశీస్సులు, ప్రోత్సాహం అర్థిస్తూ మీ ముందుకు వస్తున్నాను.

అవసరమనిపించి నా కథ కొంత మీకు వివరించాను. బోర్ కొట్టించి నందుకు క్షమించండి. ఇక అసలు కథను ఆస్వాదించండి.

**- రచయిత**

# ప్రేరణ

చిన్నతనంలో సైకిల్ నేర్చుకోవడానికి, బ్యాటు కొనుక్కోవడానికి తను కూడబెట్టుకున్న డబ్బు ఇచ్చి, ప్రోత్సహించిన అమ్మ-

అప్పుల వాళ్ళు ఇంటికొస్తే, ఆ విషయం మాకు తెలీకూడదని గాభరాగా షర్టు ధరించి, మిట్ట మధ్యాహ్నం మండుటెండలో కాళ్ళకు చెప్పులు, నెత్తిన గొడుగు లేకుండా బైటికి వెళ్ళిన నాన్న-

కుతురైనా, పెద్ద కొడుగ్గా బాధ్యత తీసుకొని, నాన్న చేసిన అప్పులు తీర్చి "అమ్మ" తరువాత ఆ స్థానాన్ని ఆక్రమించి, నా పురోగతికి పాటుపడిన అక్క-

కాలేజీలో రంగువెలసిన నాపాత డ్రస్సులు చూసి జాలిపడి, తనింటికి తీసుకువెళ్ళి, నాకు అవసరమైన కొత్త డ్రస్సులు అందివ్వడమే కాకుండా, అడిగిందే తడవుగా ఆర్థిక సహకారం అందించిన ప్రాణస్నేహితుడు ఆంజనేయులు.-

సినిమాహాల్లో గేటు కీపర్ ఉద్యోగం చేస్తూ, తనకుటుంబం కోసం సంపాదించిన నెలరోజుల జీతంతో నా కాలేజీ ఫీజుకట్టిన ప్రియ మిత్రుడు, పెంచల్రావు (ఎక్కడున్నాడో తెలీదు)-

టెండూల్కర్‌ను ఇన్స్పిరేషన్‌గా తీసుకొని ప్రతిష్టాకరమైన ఐ.ఐ.టి.లో సీటు సంపాదించి, ప్రస్తుతం ఎన్.టి.పి.సి.లో డిప్యూటీ మేనేజర్‌గా పనిచేస్తున్న మా పెద్దబ్బాయి చి॥భాస్కరుని సంతోష్, సంగీత ప్రపంచంలో ఓ స్థానం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మా రెండవ అబ్బాయి చి॥భాస్కరుని సాయిచరణ్ (చెర్రీ).-

అనుక్షణం నాకు ప్రోత్సాహాన్ని అందిస్తూ, కంటికి రెప్పలా కాపాడుతున్న నా శ్రీమతి మీనాకుమారి-

మగవాళ్ళ జీవితాలతో ఆడుకొనే ఆడవాళ్ళ అకృత్యాలు-

పెళ్లవగానే వేరే కాపురం పెట్టి, తల్లిదండ్రులనుంచి పిల్లల్ని వేరు చేసి, అటు తల్లిదండ్రుల, ఇటు పిల్లల మానసిక సంక్షోభానికి కారకులైన కసాయి ఆడవాళ్లు-

సలహాలు, సూచనలు అందించిన మాజీ రంజీ క్రికెటర్ భూపతి గౌరీశంకర్ -

ఎందరో వ్యక్తులు, మరెన్నో సంఘటనలు ఈ నవలకు ప్రేరణ అని సవినయంగా మనవి చేసుకుంటూ, తొలిప్రచురణలో తప్పు లేవైనా గమనిస్తే, పెద్ద మనసుతో క్షమించవలసినదిగా అర్థిస్తూ-

తప్పులు, సలహాలు తెలియజేస్తే, మలి ప్రచురణలో మార్పులు చేర్పులు చేయగలనని సవినయంగా విన్నవించుకుంటున్నాను.

ఈ పుస్తక ప్రచురణకు సహకరించిన శ్రేయోభిలాషులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

- రచయిత




**నా** పేరు సచిన్. ఒరిజినల్ పేరు సచ్చితానందశాస్త్రి. సచిన్ టెండుల్కర్ మీదున్న అభిమానంతో నాపేరును సచిన్‌గా మార్చుకున్నాను. ఎవ్వరైనా సరే నన్ను సచిన్ అని పిలవాల్సిందే. అలా పిలిస్తే నాకు పరమానందం. అలా కాకుండా ఎవ్వరైనా "సచ్చితానందశాస్త్రీ' అని పిలిచారా! వారి ప్రాణాలు తీసేస్తాను! తస్మాత్ జాగ్రత్త!

మా నాన్నగారిపేరు వెంకట్రామయ్య. అమ్మపేరు అన్నపూర్ణమ్మ. ఒక్కతే అక్క. పేరు సౌదామిని. మాది మధ్యతరగతి సనాతన బ్రాహ్మణ కుటుంబం. పేరుకు మాత్రమే మధ్యతరగతి. ఆర్థిక పరంగా చూస్తే అట్టడుగువర్గం. ఆచారాలు, ఆత్మాభిమానులే మాకున్న ఆస్తి పాస్తులు. ఆభరణాలు. మహనీయులంతా మా వంశస్థులే అని మా పెద్దలు చెబుతుంటే, చెప్పద్దూ, మొదట్లో గొప్పగానే ఫీలయ్యేవాడిని. కళలను ఆదరించేరోజుల్లో గొప్పగొప్ప మహారాజుల వద్ద పనిచేసిన ఆ తరువాతి తరం పూర్వీకులు, తమ ప్రతిభాపాటవాలతో మహారాజులను మెప్పించి సంపాదించిన అగ్రహారాలను, ఆభరణాలను, భూములనూ జరుగుబాటుకోసం కొంత, దానధర్మాల కోసం కొంత, పేరు ప్రతిష్టల కోసం కొంత, ఆడంబరాలకోసం మరికొంత వినియోగించి, మా వంతు వచ్చేసరికి చిల్లిగవ్వకూడా మిగిల్చలేదని తెలుసుకున్న తరువాత కానీ తెలిసిరాలేదు వారిగొప్ప తనమంతా. నాగురించి నేను చెప్పుకోవాలంటే, తెల్లటి మా అమ్మ ఛాయ, అందచందాల్ని, దృఢమైన నాన్న పర్సనాలిటీని పుణికి పుచ్చుకున్న నాది, పదిమందినీ ఆకర్షించగల ప్రత్యేక వ్యక్తిత్వం.

## క్రికెట్ అండ్ లవ్

నాన్న అహంకారి కాదు కానీ, ఆయనకు ఆత్మాభిమానం ఎక్కువ. అవతలివాడు ఇబ్బందిపడని రీతిలో ఆచార వ్యవహారాలు నిష్ఠగా పాటించేమనిషి. అవి మనసునూ దేహాన్ని శుభ్రంగా ఉంచుతాయని నిక్కచ్చిగా నమ్మే మనిషి. నిత్య దరిద్ర్యాన్ని అనుభవిస్తున్నా ఉన్నదాంట్లో సర్దుకుపోతాడు తప్పించి, ప్రాణం పోతున్నా ఎదుటి వాడిముందు చేయిచాచడు. ముక్కుకు సూటిగా వెళ్ళే మనస్తత్వం. అన్యాయాన్ని సహించలేని వ్యక్తిత్వం. నమ్మినవాడికి ప్రాణం ఇస్తాడు. నమ్మకద్రోహం చేసిన వాడ్ని జీవితంలో క్షమించడు. కష్టమెంతైనా పడతాడు కానీ మాట అంటే మాత్రం పడడు. లౌక్యం తెలియక, ఎక్కడా అడ్జెస్ట్ కాలేక ఇప్పటికి పది కంపెనీల్లో ఉద్యోగాలు మారాడు. చివరకు ఎలాగోలాగ బట్టలవ్యాపారం చేసే పారిశ్రామికవేత్త డి.కె.రావ్ కంపెనీలో ఎకౌంటెంట్‌గా స్థిరపడ్డాడు. జీతం తక్కువైనా ఆయన గౌరవమర్యాదలకు మెచ్చి అక్కడ ఉండిపోయాడు. వ్యాపారదక్షత గల రావ్, నాన్న మెంటాలిటీ, సిన్సియారిటీ చూసి, ఆయన అవసరం తనకు బాగా ఉందని గ్రహించి తనవద్దే ఉంచేసుకున్నాడు. అడ్డమైన చాకిరికీ అలవాటుపడ్డ నాన్న, డి.కె.రావ్‌కు తన జీవితాన్ని అంకితం చేశాడు.

అమ్మ, నాన్న అడుగుజాడల్లో నడిచే అభ్యుదయభావాలుగల స్త్రీమూర్తి. తనింట్లో ఎవరు అడుగుపెట్టినా, ప్రేమ, కరుణ కురిపించి ఆదరంగా చేరదీస్తుంది. ఆర్థికంగా తప్పిస్తే, మిగతా విషయాల్లో ఏ క్షణంలో అడిగినా కాదనకుండా తనవంతు సహకారం అందిస్తుంది.

ఇక అక్కకు నేనంటే మహాప్రాణం. నాకు అక్కంటే మహాఇష్టం. మా ఇద్దరిదీ మాటల్లో చెప్పలేని మధురానుబంధం. అక్క నాపై చూపే అభిమానాన్ని చూసి ఒక్కొక్కసారి ఆమెనుకూడా "అమ్మా" అని పిలవాలనిపిస్తుంటుంది.

మా అమ్మకు అక్కపుట్టిన పదేళ్ళ తరువాత, మరో సంతానానికి అవకాశం లేదని భావించిన తరుణంలో, మరొకరు పుట్టినా సంసారానికి అదనపు భారమవుతుందని నాన్న అనుకుంటున్న సందర్భంలో, అందరి అంచనాలను తారుమారుచేస్తూ, అనవసర ప్రాణిగా నేను అమ్మకడుపులో పడ్డాను. భూమ్మీదపడ్డ మరుక్షణం అమ్మ ఆరోగ్యాన్ని దెబ్బతీశాను. అప్పటిదాకా అతికష్టంమీద సంసారం నెట్టుకొస్తున్న నాన్నకుకూడా ఒక్కసారిగా సినిమా కష్టాలు మొదలయ్యాయి. నాన్నజీతం సగం అమ్మమందులకే సరిపోయేది. ఇల్లు గడవటం కష్టమవడంతో అక్క చదువుకు స్వస్తిచెప్పి డి.కె.రావ్. బట్టలదుకాణంలో సేల్స్‌గర్ల్‌గా చేరింది. దీంతో అందరూ

నన్ను "నష్టజాతకుడనీ".. "ఐరన్‌లెగ్" అని పిలవడం మొదలుపెట్టారు. ఐనా అమ్మ అక్కమాత్రం అమ్మలక్కల మాటలు లెక్కచేయక నన్ను అపురూపంగా చూసుకుంటూ, అల్లారుముద్దుగా పెంచుతున్నారు. నాన్నకు నామీద అయిష్టం లేకపోయినా, జాతకాలమీద ఉన్న నమ్మకంతో, ప్రాణప్రదంగా చూసుకుంటున్న అమ్మ అనారోగ్యం పాలై అన్నికష్టాలు ఒక్కసారిగా ముంచుకురావడంతో నష్టజాతకుడన్న నెగిటివ్ ఫీలింగ్ ఆయన మనసులో నాటుకుపోయింది.

పదిహేనేళ్ళు నిండిపోయాయి. తనపని తాను చేసుకోవడం తప్ప అమ్మ ఇంటిపనీ, వంటపనీ చేయలేకపోతోంది. ఇన్నేళ్ళు అన్ని పనులూ అక్క, నాన్న షేర్ చేసుకున్నారు తప్ప, నాకొక్క పనికూడా అప్పగించలేదు. నన్ను బాగా చదివించి ఓ డాక్టరు చేయాలన్నది నాన్న కోరిక. అందుకే ఆర్థిక స్థోమతలేకపోయినా, డొనేషన్ కట్టి డి.కె.రావ్ రెకమెండేషన్‌తో నగరంలో పేరున్న బి.బి.ఆర్. కాలేజీలో చేర్పించాడు. అమ్మకు ఆరోగ్యం బాగాలేనప్పటినుంచీ నన్ను డాక్టరు చేయాలన్న అభిలాష నాన్నలో బలంగా నాటుకుపోయింది.

అప్పుడప్పుడే చదువులో రాణిస్తున్న నాకు ఉన్నట్టుండి క్రికెట్ పిచ్చి పట్టుకుంది. చిన్నతనంలోనే రికార్డులు సృష్టించి క్రికెట్‌లో నూతనాధ్యాయానికి నాంది పలికిన సచిన్ టెండుల్కర్ నా ఆరాధ్య దైవమయ్యాడు. ఆయన్ను 'రోల్ మోడల్'గా తీసుకొని క్రికెట్‌లో రాణించాలన్న పట్టుదల మొదలయ్యింది. కానీ ఎలా! క్రికెట్ చాలా కాస్ట్లీగేమ్. ప్రస్తుత పరిస్థితులలో చదివించడానికే నాన్నకు తలప్రాణం తోకకొస్తోంది. కిట్ కావాలంటే కనీసం ఐదువేలుకావాలి, కోచింగ్‌లో చేరాలంటే నెలకు వెయ్యిరూపాయలు కట్టాలి. ఏంచెయ్యాలో దిక్కుతోచక పెరేడ్ గ్రౌండ్స్‌వైపు నడుచుకుంటూ వెళ్ళాను. గ్రౌండ్‌లో తెల్లటి దుస్తులు ధరించిన క్రికెట్ ప్లేయర్స్ ఎందరో సీరియస్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. వాళ్ళల్లో నేను ఒకడినైతే ఎంతబాగుంటుంది!. మనసులో అనుకొని వాళ్ళనే గమనిస్తున్నాను. కాసేపయిన తరువాత గ్రౌండ్ బైట నిలబడి, బౌండరీ దాటి వస్తున్న బంతుల్ని పరిగెత్తుకుంటూ వెళ్ళి తీసుకొచ్చి, ప్లేయర్స్‌కు ఇస్తూ కొంతలో కొంత సంతృప్తిని పొందగలిగాను. నిగనిగలాడే ఆ క్రికెట్ బంతిని ముట్టుకున్నప్పుడల్లా, ఏదో అపురూపమైన వస్తువును తాకిన అనుభూతి నా మనసును కుదిపేస్తోంది. వారం రోజులు వరుసగా అలా బంతులందివ్వడం చూసి కోచ్ భరద్వాజ ఓ రోజు దగ్గరికి పిలిచాడు. తిడతాడేమోనని భయపడుతూనే ఆయన వద్దకు వెళ్ళాను.

**క్రికెట్ అండ్ లవ్**

"రోజు ఇలా ఎందుకు చేస్తున్నావ్" వంపుతిరిగిన మీసాన్ని సరిచేసుకుంటూ అడిగాడు.

"నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టంసార్. ఫీజు కట్టి క్రికెట్ నేర్చుకునే ఆర్థిక స్థోమత నాకులేదు. ఇలా బంతిని విసురుతూ కొంతలో కొంత సాటిస్ఫాక్షన్ పొందుతున్నాను" అన్నాను దీనంగా చూస్తూ.

భరద్వాజ నన్ను డ్రస్సింగ్ రూమ్ పక్కనున్న గదిలోకి తీసుకెళ్ళి గోడమీదున్న క్రికెటర్స్ పేర్లు చదమన్నాడు. నేను గతంలోని హైదరాబాద్ ప్లేయర్స్‌తోపాటు ఈ మధ్యే రిటైర్ అయిన వి.వి.ఎస్.లక్ష్మణ్ వరకూ అందరిపేర్లు గడగడచెప్పాను.

భరధ్వాజ నావంక ఆశ్చర్యంగా, ఒకింత ఆనందంగా చూశాడు.

"వీళ్ళంతా ఈ గ్రౌండ్‌లోనే ఆడి, టెస్ట్ ప్లేయర్స్ అయ్యారు. ఆ స్టేజికి చేరుకోవాలంటే కేవలం ఆశ ఒక్కటే ఉంటే చాలదు. కృషి పట్టుదల ఉండాలి' అన్నాడు నొక్కి పలుకుతూ.

"నాకు కోచింగ్ ఇచ్చి చూడండి. మీ పేరు నిలబెట్టకపోతే అప్పుడు అడగండి", అన్నాను కాన్ఫిడెంట్‌గా .

"నీది టీనేజ్ మైడియర్ యంగ్‌బాయ్! నీలాంటి వాళ్ళను చాలామందిని చూశాను. మాటలు కోటలు దాటతాయి. ఆచరణకొస్తే అంతా జీరో" అన్నాడు.

"యు ఆర్ అండర్ ఎస్టిమేటింగ్ మి సార్! ఏదైనా అనుకుంటే దాన్ని సాధించేవరకూ నేను నిద్రపోను"

"దెన్ జాయిన్ ఇన్ ది కోచింగ్ సెంటర్" అన్నాడు మామూలు ధోరణితో.

"ఐ హేవ్ నో మనీసర్" అన్నాను దీనంగా.

"డోంట్ టెల్‌మీ కాక్ అండ్ బుల్ స్టోరీస్. వెన్ దేర్ ఈజ్ ఎ విల్ దేరీజ్ ఎ వే!

"అదికాదు సార్..!

నేను చెప్పబోతుంటే మధ్యలోనే కలుగజేసుకున్నాడు.

"డోంట్ వేస్ట్ మై టైం. గెట్ లాస్ట్" భరద్వాజ ఓ అరుపు అరిచి ముందుకు కదిలాడు.

నా పరిస్థితిని అర్థం చేసుకోకుండా అలా గదిమినందుకు నాకు ఎక్కడలేని కోపం వచ్చింది. ఆ తరువాత దు:ఖం ముంచుకొచ్చింది.

గోడమీదున్న ఫోటోల వద్దకు వెళ్ళాను. అడ్మిరేషన్‌తో చూస్తూ, చేతులతో తడిమితడిమి తృప్తి పడ్డాను. "వీళ్ళ పక్కన నా ఫోటో ఉంటే" ఆ భావన మనసును థ్రిల్‌తో నింపేసింది. కర్తవ్యం గుర్తొచ్చింది. ఇంటికి బయలుదేరాను. అమ్మకు నిద్రరాక మంచంమీద అటుఇటూ కదులుతోంది. ఆమెవద్ద పాత కాలంనాటి ట్రాన్సిస్టర్ రేడియో ఒకటుంది. ఆమెకు ఘంటసాల పాటలంటే చాలా ఇష్టం. పాత పాటలకోసం ఆమె స్టేషన్లన్నీ మారుస్తుంటుంది. అప్పుడప్పుడూ ఉన్నట్టుండి అది మ్రోగనని మొరాయిస్తుంది. అమ్మ దానిమీద ఓ దెబ్బ వేస్తుంది. అంతే. వెంటనే మ్రోగుతుంది. వారిమధ్య ఉన్న అవినాభావ సంబంధం అలాంటిది. ఆడాళ్ళను విలన్లుగా చూపే టీ.వి. సీరియళ్ళు ఆమెకు పరమ అసహ్యం. అందుకే అటువైపు వెళ్ళదు. ఇంట్లో నాన్నలేడు. అక్క రావడానికి ఇంకా సమయం పడుతుంది. నా మనసులోని మాట బైటపెట్టడానికి ఇదే సరైన సమయమని భావించిన నేను, చిన్నగా అమ్మకాళ్ళవద్ద కూర్చొని కాళ్ళు ఒత్తడం ప్రారంభించాను. ఆ పనిచేస్తున్నానంటే తనతో ఏదోపనుటుందని అమ్మకు కూడా బాగా తెలుసు.

"ఏంటిరా విషయం" అడిగింది.

"నేను క్రికెట్ ఆటలో కోచింగ్ తీసుకోవాలనుకుంటున్నానమ్మా" అన్నాను గోముగా.

"తీసుకో నాన్న"

"నెలకు వెయ్యిరూపాయలు అవుతుంది. చేరేముందు క్రికెట్ కిట్ కొనుక్కోవాలి. అందుకోసం ఐదువేలవుతుంది" అన్నాను.

"మనింటి పరిస్థితులు నువ్వు చూస్తునే ఉన్నావుగా నాన్న! అంతడబ్బు కట్టి ఆట నేర్చుకోవడం మనవల్ల అయ్యే పనేనా! నువ్వేదో చదివి ఉద్ధరిస్తావని, ఇంటికి పెద్దదిక్కై ఆదుకుంటావని మీనాన్న నీమీద గంపెడు ఆశలు పెట్టుకున్నాడు. ఇప్పుడు చదువు అశ్రద్ధచేసి ఆటపాటలు అంటే ఆయన ససేమిరా ఒప్పుకోరు" అంది అమ్మ.

"చదువు అశ్రద్ధ చేయనమ్మా! చదువుతోపాటు క్రికెట్ కూడా ఆడతాను. సచిన్ టెండుల్కర్‌లాగా పెద్ద టెస్టు ప్లేయరవుతాను. బాగా డబ్బు సంపాదించి మనం కష్టాల్లోంచి బైటపడేలా చేస్తాను. మనమంతా హాయిగా, సుఖంగా బ్రతకడానికి అన్ని సౌకర్యాలు సమకూరుస్తానమ్మా" ఆవేశంగా చెప్పాను.

నా కోరిక ఏంటో అమ్మకు పూర్తిగా తెలిసిపోయింది.

"నీ చిన్న బుర్రలో ఇన్న ఆలోచలున్నాయా!" అంటూ అమ్మ నా నుదుటన ముద్దాడింది.

"మనీ మేక్స్ మెనీ థింక్స్ అమ్మా. ఈ ప్రపంచంలో హాయిగా బ్రతకాలంటే డబ్బు చాలాముఖ్యం. నువ్ నాకు కిట్ కొనిచ్చావనుకో. నువ్విలా చూస్తూ ఉంటేనే నేనలా ఎదిగి నీ కోరికలన్నీ చిటికెలో తీర్చేస్తాను." అన్నాను అమ్మను ఊరిస్తూ. ఏమనుకుందో ఏమో. అమ్మ తన చేతివేలికున్న ఉంగరం తీసి నా కిచ్చింది.

"ఇది మీ నాన్న పెళ్ళైన కొత్తలో నాకు ప్రెజెంట్ చేసిన ఉంగరం. ఇన్నాళ్ళు దీన్ని ఓ అపురూపమైన వస్తువుగా, నా శరీరంలో ఒక భాగంగా చూసుకున్నాను. ఎంత విలువైనదైనా అవసరానికి ఉపయోగపడకపోతే దానివిలువ శూన్యం. ఇది నీ భవిష్యత్తుకు పునాది వేయాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాను.." అంది అమ్మ.

ఉంగరం తీసుకోవడం మనసుకు కష్టమనిపించినా ప్రస్తుతానికి వేరే మార్గం లేదు.

"మా అమ్మ బంగారు కొండ" అంటూ అమ్మ బుగ్గమీద ముద్దు పెట్టుకొని హుషారుగా బైటకు నడిచాను.

– ★ –

అమ్మ ఉంగరం అమ్మగా వచ్చిన డబ్బుతో బ్యాట్, కిట్ కొనుక్కొని మిగతా డబ్బు కోచింగ్ సెంటర్‌లో కట్టాను. వైట్ డ్రస్ కొనుక్కోవడానికి డబ్బు సరిపోలేదు. స్టోర్ రూంలో ఒకటి రెండు పాత డ్రస్సులు ఉన్నాయని తెలిసి, స్టోర్ రూం ఇన్‌చార్జి కరీం అంకుల్ దగ్గరికెళ్ళాను. కరీం అంకుల్ ప్లేయర్స్‌కు కిట్ ఆర్టికల్స్ అందిస్తూ బిజీగా ఉన్నాడు. ఆ సమయంలో అందరిముందూ అడిగితే అవమానంగా ఉంటుందని భావించి చాలాసేపు వెయిట్ చేశాను. డిస్ట్రిబ్యూషన్ అయిపోయిన తరువాత కరీం అంకుల్ దృష్టి నామీద పడింది.

"చాలా సేపటినుంచి వెయిట్ చేస్తున్నావ్! ఏం కావాలి!" అడిగాడు. సిగ్గువిడిచి పరిస్థితి వివరించాను. కరీం అంకుల్ అర్థం చేసుకుని ఉన్నదాంట్లో ఓ మంచి డ్రస్సు చూసి నాకందించాడు. వాటిల్లో ప్యాంటు వెనుక ఓ చిల్లు ఉందని గ్రహించిన నేను అక్క చేత కుట్టించుకోవడానికి ఇంటిదారిపట్టాను.

– ★ –

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1955**

* * *